జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 22 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6



## సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



2లో...

# రయ్... రయ్...
## బాబోయ్ మైనర్ డ్రైవింగ్



2 లో..

- ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్న మైనర్లు
- అతివేగం ఫ్యాషన్ ప్రమాదం జరిగితే తండ్రిపై కేసు
- ఇల్లందు ప్రధాన రోడ్డు బిటి రోడ్డు వల్ల పెరిగిన స్పీడ్
- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురి సూచన

రయ్...రయ్.. మంటూ మైనర్లు రోడ్లపై దుమ్ము రేపుతున్నారు... వారి వాహనాల వేగానికి పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. మైనర్లకు వాహనం ఇవ్వవద్దని చట్టాలు చెబుతున్న అవి కొంతమంది మైనర్ల తల్లిదండ్రులకు పట్టడం లేదు. తమ బిడ్డ బండి తోలుతున్నాడనే మురిపమే తప్ప జరగరానిది జరిగితే ఎదుర్కొనే పరిణామాలపై ఆందోళన పడటం లేదు. దీంతో రోడ్లపై మైనర్లు దూసుకుపోతున్నారు. పోలీస్ శాఖ నిఘా గట్టిగా ఉన్నా కానీ పట్టణంలోని ప్రధాన రోడ్లు, బస్తీలు, గల్లీలలో వీరి దెబ్బకు అందరు హడలిపోతున్నారు.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## అంధత్వ నివారణకు స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

### ఉచిత కళ్లజోళ్ల పంపిణీలో ఎమ్మెల్యే తెల్లం



*భద్రాచలం, నవంబర్ 21 ప్రజాజ్యోతి:*

అంధత్వ నివారణకు స్వచ్చంద సంస్థలు, పుష్పగిరి కంటి ఆసుపత్రి నిర్వాహకుల సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ, సికింద్రాబాద్ వారి పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాలలో కంటి సమస్యలున్న వారికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్లు హాజరై వారి చేతులమీదుగా

మిగతా 2 లో...

# పిల్లలకు వ్యసనంగా సెల్ ఫోన్లు !

## సెల్ లేకుంటే పూటగడవని వైనం ..



*భద్రాచలం టౌన్, నవంబర్ 21, (ప్రజాజ్యోతి ):*

పిల్లలైనా, పెద్దలైనా.. సెల్ ఫోన్ లేకుంటే పూట గడవని పరిస్థితి ఎక్కువ సమయం సెల్ ఫోన్ గడపడం వల్ల మానవ సంబంధాలు దెబ్బ తింటున్నాయి. 91శాతం మంది పిల్లలు వారి ఫోన్కు దూరం గా ఉండాల్సి వస్తే ఆందోళన చెందుతున్నారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధాలపై స్మార్ట్ ఫోన్ ప్రభావం చాలా చూపుతుంది .ముంబై,కోల్ కత్తా ,చెన్నై,హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్ వంటి నగరలో 1500కు పైగా స్మార్ట్ఫోన్లు ఇందులో ఎక్కువసమయంగేమింగ్కేటాయిస్తున్నారు. 90శాతం పిల్లలకు ఇంట్లో ఉంటే ఫోన్ తప్ప వేరే ధ్యాస ఉండడం లేదు. అన్ని గంటలు ఫోన్లతో గడుపుతుండ డంతో వారి మానసిక ఆరోగ్యం పాడవుతుంది.ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్ ఫోన్లు, స్క్రీన్లను పక్కనపెట్టి.. తమ సమయాన్ని ప్రతిఒక్కరూ కుటుంబ సభ్యులతో భాగస్వాములు కావాలి 12 ఏళ్లకు పైబడిన పిల్లలు వీరు రోజు కొన్నిగంటలపాటు ఫోన్లకు అతుక్కుపోతున్నారు.దానితో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. 91శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్ఫోన్ అందకుండా చేయాలని చూస్తున్నారు. స్మార్ట్ఫోన్ చూస్తున్న ప్పుడు పిల్లలు వచ్చి అంతరాయం కలిగిస్తే 90 శాతం మంది పేరెంట్స్ చికాకు పడుతున్నారు. 90 శాతం మంది పేరెంట్స్ స్మార్ట్ఫోన్వల్లతమపిల్లలతోక్వాలిటీటైమ్గడపలేకపోతున్నారు. 80శాతంమంది ఉదయం నిద్ర లేవగానే.. 69శాతం మంది రాత్రి నిద్ర పోయేముందు ఫోన్చూస్తు ఉండిపోతున్నారు.తల్లిదండ్రులు రోజులో సగటున 7.7 గంటల పాటు స్మార్ట్ఫోన్లు వాడుతున్నారు. పిల్లలతో రోజుకు సగటున 2 గంటలు గడిపితే ఆటైమ్లోకూడా తాము ఫోన్లో మునిగిపోతున్నట్లు 75శాతం. మంది పేరెంట్స్ పిల్లలతో సరిగా లేదన్న ఆపరాధ భావన కలుగుతుంది. పేరెంట్స్ స్మార్ట్ఫోన్లో ఉనప్పుడు పిల్లలు 91 శాతం మంది ఒంట రితనంలో ఉన్నట్లు భావిస్తున్నారు.70% మంది తల్లిదండ్రులు తమ నైపుణ్యం పె దించుకోవడానికి స్మార్ట్ఫోన్లపై ఆధారపడుతున్నారు పిల్లల విషయానికొస్తే సమాచారం కోసం, విజ్ఞానం కోసం స్మార్ట్ ఫోన్ ఒక వాహకంగా పనిచేస్తున్నట్లు 60 శాతం మంది చెబుతున్నారు. 58 శాతం మంది పిల్లలు స్నేహితులతో కనెక్ట్ అయ్యేందుకు స్మార్ట్ఫోన్లు వాడుతున్నారు.

# సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబ వివరాలను పకడ్బందీగా ఆన్లైన్లో నమోదు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా ఆన్లైన్లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు కీలకంగా వ్యవహరించాలని, కుటుంబాల వివరాలు అంశాలవారిగా ప్రత్యేక ఫార్మెట్లో నమోదు చేసేటపుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. సుకోవాలన్నారు. ఒక్కోక్క ఆపరేటర్కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారన్నారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ విషయంలో ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగివుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణకు స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



(మొదటి పేజీ తరువాయి... )

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అన్నివిభాగాల ప్రత్యేక నిపుణులతో వైద్యశిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు ఆర్డీవో దామోదరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలు కంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు మాట్లాడుతూ కంటి వైద్యశిబిరానికి 650మంది హాజరవ్వగా వారికి కంటి ఆపరేషన్లను బ్యాచ్ల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు 200మందికి ఆపరేషన్లు నిర్వహించామని, 360మందికి కళ్లజోళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై సూర్మయనారాయణ, జగదీష్ రామలింగేశ్వరరావు, భానుప్రసాద్, చైతన్య, బి.వెంకటరెడ్డి, గోళ్ల భూపతిరావు, పి.సీతారామిరెడ్డి, సంజీవరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రయ్... రయ్!

**ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:**

గతంలో ఇల్లందు ప్రధాన రోడ్డు సీసీ రోడ్డు ఉండడమే కాక గుంతలమయంగా ఉండేది. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే చొరవతో ప్రధాన రోడ్డును బిటి రోడ్డు వేయడం వల్ల మైనర్లు జోష్ తో ద్విచక్ర వాహనాలను వేగాన్ని అంచనా వేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు రవాణా చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మైనర్లకు బైక్ ఇచ్చి జరగరానిది ఏదైనా జరిగితే తండ్రిపై కేసు నమోదు చేస్తారు. అంతే కాకుండా శిక్ష కూడా ఉంటుంది. వాహనం ఇచ్చే ముందు అర్హులా..కాదా అనేది తెలుసుకోవాలి. దీనిపై మరింతగా రవాణా శాఖ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లలు మారం చేయడం, గారాబం వల్ల బైక్ ఇచ్చి వారికి ఆపదలోకి నెత్తుతుంటారు కొంతమంది తల్లిదండ్రులు. గుంతల రోడ్లపై రయ్ రయ్ మంటూ వెళుతూ ప్రమాదం బారిన పడుతున్నారు. వారు ప్రమాదాల బారిన పడడమే కాకుండా ఇతరుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. మైనర్లు వాహనం నడిపి ఇతరుల మరణానికి కారణం అయితే జువైనల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ నిర్వహించి వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు రూ.25 వేల జరిమానా విధించడం జరుగుతుంది. వాహనం ఇచ్చిన తండ్రికి మూడేళ్లు జైలు శిక్ష విధించే అవకాశం కూడా ఉంది. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో సరికొత్తగా వాహనాల సైలెన్సర్లను మార్చి శబ్దం అధికంగా వచ్చే వాటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు మరింత భయానికి గురవుతున్నారు. ఇల్లందు ప్రధాన రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ కు కళ్లెం వేయాలని పలువురు కోరుతున్నారు.

### బండి నడిపేందుకు వీరు అర్హులు...

1988 చట్టం ప్రకారం వాహనం నడిపేందుకు వయసు 18ఏళ్ళు నిండి ఉండాలి. ఇంజన్ సామర్థ్యం 50సిసి మించరాదు. వాహనం ఎవరు పేరున ఉంటే వారే నడపాలి. 18ఏళ్ళు నిండిన వారు నిబంధనలకు విరుద్ధంగా వాహనం నడిపి ఒకరి మృతికి కారకులైతే వారిపై కేసు నమోదు చేసి వారిని జువైనల్ హోమ్ కు తరలిస్తారు. తండ్రిపై హత్య నేరం కింద కేసు నమోదు చేస్తారు. దీనికి ఏడాది నుండి మూడేళ్లు జైలు శిక్ష విధిస్తారు. వాహన రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది.

## మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు:

**బత్తుల. సత్యనారాయణ, సిఐ ..ఇల్లందు...**



మైనర్లకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వాహనాలు ఇవ్వవద్దు. అతివేగం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ఆ మైనర్ల జీవితం నాశనం అవుతుంది. తండ్రిపై సైతం కేసు నమోదు చేస్తారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేస్తున్నాం. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులు కొంత గారాభం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.



# పాప్‌కార్న్

## తింటే ఆనందం... వింటే ఆశ్చర్యం

పాప్ కార్న్.. మొక్క జొన్న పేలాలు ఓష్ అంతేగా , అది కూడా ఒక ఆహారమేనా? అని అనుకుంటారు చాలా మంది సినిమా హాల్ ఇంటర్వెల్ లో, ప్రయాణాలలో కాలక్షేపం కోసం పాప్ కార్న్‌ను చాలా మంది తింటుంటారు. మొక్కజొన్నలను మంచి పోషకాలు గల నూనెతో, వెన్నతో కూడా తయారు చేసుకోవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి, వేడి వేడివి తింటే ఎంతో రుచిగా ఉంటాయి. కాస్తంత ఉప్పు, కారం కలిపి తయారు చేసుకోవచ్చు. లేదా ఉప్పు, కారం కలపకుండా కూడా తయారు చేసుకోవచ్చు.

అవి తింటుంటే ఎందో ఆనందంగా ఉంటుంది. కానీ వాటితో శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నది వింటే ఆశ్చర్యం వేస్తుంది. వాటిలోని పోషకాలు , ఇతర అంశాలు వింటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. వేసవిలో జఠరాగ్ని సరిగా పనిచేయదు. ఆకలి కూడా సరిగా ఉండదు. ఈ సమయంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలి. అటువంటి వాటిలో పాప్ కార్న్ కు ప్రథమ స్థానం ఇవ్వచ్చు. మొక్కజొన్నలు ఆరువేల సంవత్సరాల క్రితం నుంచి వాడుకలో ఉన్నాయని చరిత్ర చెబుతోంది

పాప్ కార్ ్నను రెగ్యులర్ గా తీసుకోవచ్చు. ఇది బ్లడ్ లో సుగర్ ను నియంత్రిస్తుంది. కొలెస్టరాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ శక్తిని పెంచుతుంది. ఎముకలకు సంబందించిన వ్యాధులకు పనిచేస్తుంది, అస్టియో పోరోసిస్ ను నియంత్రిస్తుంది. బరువును తగ్గించడానికి ఉపకరిస్తుంది.

పాప్ కార్న్ ఇప్పుడు మార్కెట్లో అనేక ఫ్లేవర్లలో దొరుకుతోంది. మైక్రో ఓవెన్ తో వీటిని తయారు చేసుకోవచ్చు . వీటిని సులభంగా తయారు చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు కూడా ఇంది ఎంతో మంచి ఆహారంగా చెప్పచ్చు. వెన్నతో, ఆలివ్ అయిల్ తో, వెజిటబుల్ అయిల్ తో తయారు చేసుకోవచ్చు.

నీరు 3.32 , శక్తి 387, ప్రొటీన్లు 12.94, కార్బో హైడ్రేట్ లు 77.78, ఫైబర్ 14.5, సుగర్స్ 0.87, కాల్షియం 7 , ఐరన్ 3.19, మెగ్నీషియం 144, ఫాస్పరస్ 358, పొటాషియం 329, సోడియం 8 గ్రాముల చొప్పున ఉంటాయి.

పాప్ కార్న్ లో ఫైబర్, పోలీ ఫెనాలిక్ మిశ్రమాలు, యాంటీ యాక్సిడంట్లు, విటమిన్ బి కాంప్లెక్స్, మాంగనీస్ ,మెగ్నిషియమ్ మిశ్రమాలు ఉంటాయి. దాదాపుగా మినరల్స్, బి కాంప్లెక్సు వి టమిన్లు ఉండడం వల్ల విటమిన్ ఇ ఇతదితరులు ఉండడం వల్ల జీర్ణ క్రియ ను మెరుగు పరుస్తుంది కార్డియాక్ సిస్టమ్ పై ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె పోట్లు, స్ట్రోక్స్ లను కూడా నియంత్రిస్తుంది. రక్త నాళాలనుంచి రక్తంను పంపు చేసుకునేందుకు గుండె కష్టపడకుండా పాప్ కార్న్ సహకరిస్తుంది.

### శరీరానికి పుష్టి

ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేస్తుంది. మధుమేహవ్యాధిగ్రస్తులకు పాప్ కార్న్ మేలు చేస్తుంది, ఒక సాధారణ కప్పు పాప్ కార్న్ లో 30 కేలరీలు ఉంటాయి. ఇంతే మోతాదులో ఉండ□ ెగ్రీజీ పొటాటో చిప్ కంటె ఐదు రెట్లు తక్కువగా కేలరీలు పాప్ కార్న్ లో మిళితమై ఉంటాయి. అయితే ప్రీ ప్యాకేజ్డ్ పాప్ కార్న్ ను తినకూడదు. ప్యాకేజింగ్ మెటీరియల్ పాప్ కార్న్ లో ఉండే గుణాలను తగ్గించి వేస్తుంది. అయితే పాప్ కార్న్ లో నూనెలు, నెయ్యి, కారం , ఉప్పు వంటివి ఉండడం వల్ల వాటిని ఎక్కువగా తీసుకోకుండా మితాహారంగా తీసుకుంటే మంచిదని చెప్పచ్చు.

# ప్రభుత్వ హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సులు ,ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలి

*భద్రాచలం టౌన్, నవంబర్ 21(ప్రజాజ్యోతి )*




భద్రాచలం పట్టణంలో గురువారం పిఓడబ్ల్యూ పి వై ఎల్ సంఘాల వాల్పోస్టర్ఆవిష్కరణచేయడంజరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శికెచ్చలకల్పనభద్రాచలండివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి మాట్లాడుతూ.ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆస్పత్రిలో పనిచేసే ఆయాలకు కాంట్రాక్ట్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రికివచ్చినప్పుడుప్రభుత్వఆసుపత్రిలో మందులు సరిగా లేకపోవడం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పేదవారు ప్రభుత్వ ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారని వీరికి వైద్యం సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ మరియు మందులుసౌకర్యాలుకల్పించి,ప్రభుత్వహాస్పటల్ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తోవైద్య సేవలు అందించాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ లకు, నర్సులకి రక్షణ కల్పించి. ప్రభుత్వ వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయాలని వారు అన్నారు. ప్రవేట్ ఆసుపత్రులలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఏజెన్సీలో ఉన్న ప్రజల్ని ఆర్థిక ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ ఆస్పత్రులకు కొమ్ము కాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలోకి రిఫర్ చేస్తూ ఆర్థిక సంబంధాలు పెట్టుకొని ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైద్యుల్ని గుర్తించి వారి మీద చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.ప్రవేట్ ఆసుపత్రులకు ప్రజలువెళ్ళినప్పుడుటెస్టులుమందుల పేర్లతో ఇస్తారాజ్యంగా వసూలు చేస్తున్నవారిపైచర్యలుతీసుకోవాలని.టెస్టులు ధరల చూచి ని బోర్డ్లపై ప్రకటించాలని వారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రవేట్ మెడికల్ మాఫీ అని అరికట్టాలని వారి అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో. దాసరి సాయన్న, కుమారి, ఎస్.కె మైమదా, కృష్ణవేణి,షకీరా ,శాంత పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ

*టేకులపల్లి, నవంబర్ 21, ప్రజాజ్యోతి :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ( బాల శాస్త్రవేత్తలు ) అన్నపురెడ్డిపల్లి లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో జిల్లాలోనే గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థి బి. ధోని 7 వతరగతి – 3ర్డ్ ప్రైజ్ ను ఎన్నిక కాబడ్డారు.సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులను తయారు చేసినటువంటి ఉపాధ్యాయులు డి. రమాదేవి , డి.తరా బాయి ,ఏ. సైదులు, లక్ష్మీనారాయణ , వారినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అమర సింగ్ , పాఠశాల సిబ్బంది అభినందించారు.అన్ని విభాగాలలో ప్రతిభను చాటుతున్నప్రభుత్వగిరిజనఆశ్రమపాఠశాలకోయగూడెంవిద్యార్థులు ఇటీవల జరిగిన గిరిజన రాష్ట్రస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఉట్నూర్ లో పాఠశాల నుండి టెనికాయిట్ – సీనియర్ విభాగం నుండి ఇర్పా సాయికిరణ్ 9 వ తరగతి అతడు సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. టెన్నికాయిట్ జూనియర్ విభాగం నుండి వజ్జ గౌతమ్ 7 వ తరగతి విద్యార్థి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. రాష్ట్రస్థాయి క్రికెట్ స్టేట్ మీట్ పోటీలలో అండర్ 14లో జరుపులా నిహాల్ నాయక్ 8 వతరగతి రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడల్లో ఆడి ప్రతిభ కనబరిచారు .వారి ప్రతిభను గుర్తించి వివిధ విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే పీడీ బి .మోతీలాల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు రాజు, నాగేశ్వర రావు, రమాదేవి, బాలరాజు, హము, సైదులు, మోతీలాల్ ,రాంబాబు, వెంకటేశ్వర్లు , రవి కుమార్, జానకి, మంగమ్మ, లక్ష్మీనారాయణ , భద్రు, బాల, కిషోర్ సింగ్, సామ్యా తదితరులు పాల్గొన్నారు.



## మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి



*టేకులపల్లి,నవంబర్ 21,ప్రజాజ్యోతి:*

మండల కేంద్రంలోని సులానగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలని, చలో మాల, చలో హైదరాబాద్ నినాదంతో డిసెంబర్ 1న జింఖానా మైదానంలో జరగబోయే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాలల ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాలే పుల్లయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు సులానగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల ఐక్యత వర్ధిల్లాలని ఆకాంక్షించారు.జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా ఈ సభలో పాల్గొనేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలని కాలె పుల్లయ్య కోరారు. అదేవిధంగా వాల్ పోస్టర్స్, కరపత్రాలను విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఉండేటి బసవయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్,అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్, రాసమళ్ళ నరసయ్య, కొట్టే సురేష్, కుమ్మరి గురవయ్య, ఉండేటి ధర్మరాజు, మాలప్రోలు రవి , కొప్పుల శ్రీరాములు, కొప్పుల సురేష్ బాబు, జంగం భూషణం,గుంటి భాస్కర్, రసమళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా సాగితేనే సమస్యల పరిష్కారం: వాడ బలిజ నాయకులు

★ ప్రపంచ మత్స్యకార దినోత్సవ సభలో పలు సూచనలు చేసిన చింతూరి

*చర్ల, నవంబర్ 21: (ప్రజా జ్యోతి )*

సమిష్టి పోరాటాల ద్వారానే వాడబలిజలు తమ సమస్యలను పరిష్కరించు కోగల్గుతారని వాడబలిజ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చింతూరు వెంకట్రావు పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగాగురువారం స్థానిక పంచాయితీ సంత మార్కెట్లో వాడ బలిజ కమిటీ మండల కార్యదర్శి ఎర్రావుల ప్రేమ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా జెండా ఎగరవేశారు తరువాత ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాడ బలిజల సమస్యల సాధన కోసం, రాజకీయాలకతీతంగా వాడబలిజలు సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మండల స్థాయిలో వాడబలిజ సంఘాలు క్షేత్రస్థాయిలో వాడ బలిజల సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి,వాడబలిజ హక్కుల సాధన కోసం ముమ్మందు మరిన్ని ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్స్య శాఖ ద్వారా వాడబలిజ లకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మధు, కొప్పుల రాంబాబు, పూజారి వెంకటేశ్వర్లు, సంకపాప గణపతి, ఎక్కిల కుమార్ చింతూరు వినోద్ పాల్గొన్నారు.



## రోడ్లను మరమ్మతులు చేయండి

### ప్రజల ప్రాణాలను కాపాడండి

### మాలమహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్


*భద్రాచలం టౌన్,నవంబర్ 21 (ప్రజా జ్యోతి )*



భద్రాచల పట్టణం లోరోడ్లపై గుంతలు ఏర్పడి ప్రజల ప్రమాదాలకు గురైప్రాణాలుకోల్పోయేపరిస్థితి ఉన్నందున రోడ్లను మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ సంబంధిత అధికారులను జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ వేడుకున్నారు .గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణా అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఏర్పడి భద్రాచలంకు వచ్చే లక్షలాది మంది యాత్రికులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని దేవుడు దర్శనానికి వచ్చే పరిస్థితి ఏర్పడిందని ,అదేవిధంగా స్థానిక ప్రజలు కూడా అనే ఇబ్బందులకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు సత్వరమే స్పందించి రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో సినిగిరి చిట్టిబాబు ,సిద్ది దేవయ్య ,సెనగ అర్జున్ , అశోక్ ,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 26న వాహనల లక్కీ డ్రా

*ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:*



సింగరేణిసంస్థఇల్లందుఏరియాలోని జెకె ఓసి, ఏరియా హాస్పిటల్ లో అద్దె వాహనల కోసం అక్టోబర్ నెలలో దరఖాస్తు చేసుకున్నభునిర్వాసితులకు ఈ నెల 26న లక్కీ డ్రా నిర్వహించ డం జరుగుతుందని ఏరియా జి యం జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో జియం మాట్లా డుతూ వాహనాల కోసం ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జియం కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. టెండర్లు వేసిన వారందరు సకాలంలో లక్కీడ్రా నిర్వహణకు హాజరు కావాలని కోరారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన - డిఎస్పీ



*టేకులపల్లి, నవంబర్ 21,ప్రజాజ్యోతి:*

బోడు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఇల్లందు డీఎస్పీ ఎన్.చంద్రభాను ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్ధవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్ సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు.విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు .అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు కదలికల పైనా నిఘా పెట్టాలని ఎప్పటికపుడు మావోయిస్టు సమాచారం సేకరిచాలని సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### –ఇల్లందు డీఎస్పి



**టేకులపల్లి, నవంబర్ 21,ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ బి .రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశానుసారం బోడు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆదివాసీల సంక్షేమంలో భాగంగా గుత్తి కోయల గ్రామం సిద్ధారంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన డి.ఎస్.పి ఎన్ .చంద్రభాను మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం వారి ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం అని మూఢనమ్మకాలు వదిలి ఆరోగ్యశాఖ వారు ఇచ్చే సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ చక్కటి పోషకాహారం తీసుకుంటూ మంచి ఆరోగ్యకరమైన జీవితం గడపాలని బాల్య వివాహాలు నేరం అని తెలిపారు. అని కనీసం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలాగే సంఘ విద్రోహశక్తులకు పాల్పడవద్దని ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని స్థానిక గుత్తికోయలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్,బోడు సబ్ ఇన్స్పెక్టర్ పి .శ్రీకాంత్ ఇండిజినియస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ వైద్యాధికారి డాక్టర్ బద్రు నాయక్ సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, హెల్త్ సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ధనసరి రాంబాబు , అరుణాదేవి ,స్రవంతి, సారమ్మ ,పంచాయతీ కార్యదర్శి కోరం సునీల్ కుమార్ ,మాజీ ఎంపీటీసీ కొరస ఈశ్వరయ్య ,పటేల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

**బూర్గంపహాడ్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):**



గత 19 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తున్న బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 2024–2025 వార్షిక సంవత్సరానికి గానూ జనవరిలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ ఈనెల 24వ తేదీన ఆదివారం ఉదయం 9:30ని.లకు భద్రాచలం ఆర్టీసి బస్టాండ్ వెనుక ఉన్నటువంటి సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ చైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డా.బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. మెంటల్ ఎబిలిటీ,మాథ్స్,లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోగలరని తెలియజేసారు. నవోదయ మోడల్ పరీక్ష వ్రాయ బోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరని తెలిపారు.పూర్తి వివరాలకు బ్రిలియంట్ స్కూల్ సారపాక. సెల్:9866283566,7675040619 సంప్రదించగలరని తెలియజేశారు.

## రైతుకు అండగా సంయుక్త కిసాన్ మోర్చా

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి**

**గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల అమలు చేయాలి**

**26న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయ్యాలి**

**కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు**



**లక్ష్మీదేవిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి:**

కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్ లో గురువారం సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల జాయింట్ ప్లాట్ ఫామ్ గా ఏర్పడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల రైతు నాయకులు మాట్లాడుతూ.మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హక్కులు వంటి హామీలను రద్దు చేస్తున్నారన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్లతో వ్యవసాయ పరిశోధనల కోసం అనేక ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రభుత్వ రంగంలో ఎఫ్సీఐ సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ మార్కెట్ యార్డులను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర పాలకులు నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి అమలు చేయటానికి పూనుకుందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానాన్ని తుంగలో తొక్కిందని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెంచి దోపిడీకి హద్దు పద్దు లేకుండా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని చెప్పారు. ఆహారము ఆరోగ్యము విద్య ఉపాధి ఉద్యోగం వంటి ప్రధాన హక్కులను కేంద్ర ప్రభుత్వం తమ జాబితా నుంచే తొలగించిందని అన్నారు. 13 నెలలపాటు నిరంతరంగా సాగిన రైతాంగ ఉద్యమం ప్రభావం వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 23న కొత్తగూడెం పట్టణంలో బైకు ర్యాలీ, 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య రైతు సంఘాల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ,బి ప్రసాద్ యాకూబ్ షావలి సారంగపాణి రామ్ సింగ్ వీరన్న మల్లికార్జున్, ఊక్లా, రామ్మూర్తి నాయుని రాజు కల్లూరి కిషోర్ దుబ్బాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురంలో రోగులకు అవగాహన సదస్సు

**పాల్వంచ(రూరల్), నవంబర్ 21, (ప్రజా జ్యోతి ):**

పాండురంగాపురం గ్రామం నందు వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి.టీ వీ. ఎయిడ్స్ పై అవగాహన మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా వైఆర్జి కేర్ లింక్ వర్కర్ సూపర్వైజర్ జి కావేరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు హెచ్ఐవి అనేది ముఖ్యంగా నాలుగు మార్గాలలోగ మాత్రమే సోకుతుందని.అవి ఆ సురక్షిత లైంగిక సంబంధాలు. కలుషిత సూదులు సిరంజులు కలుషిత రక్త మార్పిడి ద్వారా గర్భవతి కి హెచ్ఐవి ఉంటే పుట్టే బిడ్డలకు వస్తుందని ప్రతి ఒక్కరు ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వై ఆర్ జె కేర్ లింక్ వర్కర్స్. స్.రోజా. సెక్రటరీ జి.కాళీ మేడం గారు.ఆన్ఎం అక్కమ్మ. గారు. ఆశ మంగమ్మగారు. యువత గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రభుత్వ పాఠశాల బాలిక ఎంపిక

**చెకుముకి టాలెంట్ లో ప్రతిభ కనబరిచిన బాలికలు**

**టేకులపల్లి, నవంబర్ 21, ప్రజాజ్యోతి :**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎన్.గీత పదవ తరగతి రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనది. భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డి మండలంలో 18,19,20 వ తేదీలలో జరిగిన సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. మండల విద్యాశాఖ అధికారి జగన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శనకు గైడ్ టీచర్ ఏం. మోహన్ రావు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ వ్యవహరించారు. గుతరువారం మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎన్.గీత,వి.శ్రీహరిని పామర్,ఎస్ హర్షిత ప్రథమ స్థానం పొంది జిల్లాస్థాయిలో జరిగే పోటీకి అర్హత సాధించారు. విద్యార్థినుల తల్లిదండ్రులు. ఆనందం వ్యక్తం చేశారు.



## శ్రీ సాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

**కార్తీక మాసం గురువారం కావడంతో బారులుతీరిన భక్తులు**

**అశ్వారావు పేట, నవంబర్ 21, ప్రజాజ్యోతి:**

కార్తీక మాసం తొలి గురువారం కావడంతో మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో భక్తులు బారులు తీరి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల 15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకి సేవచేసి, 8:30 గంటలకు బాబాప వళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబి హరిబాబు,కృష్ణారెడ్డి, సుబ్బారావు, రమాదేవి,పావని,స్వప్న,గౌరీ తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాన ప్రభువే.. శరణం అయ్యప్పా

★ యడ్లపల్లి రాంబాబు స్వామి ఇంట్లో నిత్యాభిక్ష

★ 24ఏళ్లుగా ఉదయం, రాత్రి అల్పాహారం మధ్యాహ్న భోజనం.

★ ప్రతి సంవత్సరం నవంబర్ 15నుంచి జనవరి 10వరకు నిర్వహణ



భద్రాచలం టౌన్,నవంబర్ 21, (ప్రజాజ్యోతి ):

అయ్యప్ప మాల ధరించే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోంది.అయితే స్వస్థలంలో ఉండే వారికి మధ్యాహ్న భోజనం,రాత్రి అత్పాహారానికి ఇబ్బంది లేకున్నా ఇంట్లో ప్రత్యేక వంట చేసే పరిస్థితులు లేని వారు, పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు సమస్య ఎదుర్కొంటారు. ఈ నేపథ్యాన భద్రాచలం పట్టణంలోని ఖాదర్ బాషా వీధిలోని యడ్లపల్లి రాంబాబు గురు స్వామి ఇంట్లో గత 24ఏళ్లుగా మాలధారులకు ఉదయం వడి ,మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం ఉచితంగా సమకూర్చుతారు .

**అరటి ఆకుల్లో బిక్ష....**

భద్రాచలం పుణ్యక్షేత్రంలోని అయ్యప్ప దేవాలయానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇందులో అయ్యప్ప మాల ధరించిన వారు వందల సంఖ్యలో ఉంటారు. యడ్లపల్లిరాంబాబు స్వామిసతీమణి గంగాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవంబర్ 15నుంచి జనవరి 10వతేదీ వరకు ఉదయం వడి ,మధ్యాహ్న భోజనం, రాత్రి అల్పాహారం ఉచితంగా సమకూర్చుతారు . యడ్లపల్లి రాంబాబు గురుస్వామి తన కుమారుడు యడ్లపల్లి రామారావు సహాయంతో తోటల నుంచి అరటి ఆకులు తెప్పించి భోజనం వడ్డిస్తుండడం విశేషం. ఉచితంగా 2000సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం నిర్వ హిస్తుండగా రోజూ ఉదయం వడి , మధ్యాహ్నం బిక్ష , రాత్రి అల్పాహారం అందిస్తారు . మాల ధారులకు భోజనంతో పాటు మూడు రకాలకూరలు, పెరుగు ,సాంబార్ , స్వీట్స్ సమకూరుస్తున్నారు. ఇక ఉదయం ,రాత్రి ఉప్మా, ఇడ్లీ, వడ,పెరుగు గారే,దోస,చపాతీ వంటి అల్పాహారం అందిస్తున్నారు.ఇదిలా ఉండగా రాంబాబు గురుస్వామి సతీమణి గంగాలక్ష్మి కు సాక్షాతూ అయ్యప్ప స్వామి ఒంటి పైరావడంతో గంగాలక్ష్మి అమ్మ చేతి బిక్ష తినడం అదృష్టంగా ,స్వయంగా అయ్యప్ప స్వామియే బిక్ష పెట్టినట్లు అయ్యప్ప మాల స్వీకరించిన స్వాములు భావిస్తారు .

**నిత్యాన్నదానం మా అదృష్టం:**

యడ్లపల్లి రాంబాబు గురుస్వామి

మాలధారులకు 24 ఏళ్లుగా అయ్యప్ప స్వామి , శివన్ గురుస్వామి ఆశీస్సులతో ...నా సతీమణి గంగాలక్ష్మి ,నాకుమారులు రామారావు ,చిన్నారి ,నా కూతురు కుమారి లా సహకారంతో ఉచిత నిత్యాన్నదానం చేస్తు న్నాం. అయ్యప్ప దీక్ష స్వీకరించే భక్తులకు భోజనం, అల్పాహారం అందించడం మా అదృష్టంగా భావిస్తాం .

## గిరిజన గురుకుల పాఠశాలకు 'పాకాల' ఆర్థికసహాయం రూ.60వేలు వితరణ

భద్రాచలం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ):

భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలకు ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ రూ.60వేలు ఆర్థికసాయం అందజేశారు. పాఠశాలలో టాయిలెట్స్ మరమ్మతులు, విద్యుత్ లైట్ల ఏర్పాటు, ఐరన్ టాప్స్, పైపులైన్లు, వాష్రూమ్ క్లీనింగ్ పనులను సంబంధించి ఆ నగదును గురుకులం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సరోజిని, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవిలకు అందజేశారు. గురుకులం పాఠశాలకు వచ్చిన ఆయనకు ఈ సమస్య చెప్పగానే స్పందించి నిధులు సమకూర్చడంతో ఈ పనులను చేపట్టడం జరిగిందని ప్రిన్సిపాల్స్ తెలిపారు. గతంలో గురుకులం కళాశాలకు రూ.43వేల విలువైన సౌండ్ సిస్టమ్ను కూడా ఆయన వితరణ చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శిగా గడ్డం

### –23 మందితో నూతన పట్టణ కమిటీ ఎన్నిక

భద్రాచలం, నవంబర్ 21, ( ప్రజాజ్యోతి ):

భద్రాచలం పట్టణంలో గుప్త ఫంక్షన్ హాల్ లో సీతారాం ఏచూరినగర్ కుంజా కృష్ణకుమారి ప్రోగ్రాంలో జరిగిన సీపీఎం పట్టణ 8వ మహాసభలో పట్టణ కమిటీ కార్యదర్శిగా గడ్డం స్వామి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పాటు 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో 300 మంది ప్రతినిధుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శనావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్ సమక్షంలో కమిటీని ఎన్నుకోగా కమిటీలో ఎంబీ నర్సారెడ్డి, సున్నంగంగ, బందారు శరతాబాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పొడిల్లి సంతోష్ కుమార్, సీతాలక్ష్మి కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో భద్రాచలం పట్టణాన్ని వరదల సమయంలో ముంపు నుంచి కాపాడేందుకు కరకట్ట పునఃనిర్మాణం పట్టాలని పట్టణ అభివృద్ధికి ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, రామాలయ అభివృద్ధిలో నిర్వాసితులయ్యే వ్యాపారులకు పునరావాసం కల్పించాలని అలాగే నష్టపరిహారం అందించాలని, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కేటాయించాలని భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచి వెంటనే ఎన్నికలు హిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు తీర్మానించారు. ఈ సభలో పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ మండల జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో–కన్వీనర్లు ఆకోజు, రేపాక



భద్రాచలం, నవంబర్ 21,( ప్రజాజ్యోతి ):

భద్రాచలం పట్టణంలో గుప్తా కన్వన్షన్ హాల్లో ఈనెల 27న నిర్వహించతలపెట్టిన మండలం బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో కన్వీనర్లు ఆరోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్రావులు పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ జనరల్ బాడీ సమావేశానికి ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోతు కవిత, నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ, బోదెబోయిన బుచ్చయ్యలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక పంచాయతీ ఎన్నికల్లో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వార్డుకు 50 మంది కార్యకర్తలు హాజరుకావాలన్నారు. సమావేశానికి ముందు పట్టణంలో ఆంజనేయ స్వామి పార్కు నుంచి భారీ మోటారుసైకిల్ ర్యాలీ 27న ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు ఈ సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల కన్వీనర్, కోకన్వీనర్లు, మండలాల సీనియర్ నాయకులు, మహిళా నాయకులు హాజరై సమావేశం జయప్రదం చేయాలన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, నవంబర్ 21 ప్రజాజ్యోతి:



భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్నదాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కప్ గెలుచుకున్న విద్యార్థికి అభినందనలు

పాల్వంచ, నవంబర్ 21 (ప్రజాజ్యోతి ):



పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థి జాకీర్ సులేమాన్ 10వ తరగతి బుధవారం మోహినాబాద్ గ్రౌండ్, హైదరాబాద్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 2024 కప్ ను గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజేతకు అభినందనలు తెలియజేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఎదుగుదలతో పాటు సోషల్ స్కిల్స్, ఓర్పు, ఏకాగ్రత కాంపిటేటివ్ స్పిరిట్ వంటివి పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప, జి రమాదేవి, కేమ హేశ్వరి, ఝాన్సీ, ప్రశాంతి, స్వాతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ,నవంబర్ 21(ప్రజా జ్యోతి ):

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు, సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మాలోత్ బలరాం తండ్రి, మాలోత్ వాల్యానాయక్ మరణించారు,లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కోరుకొండ రామవరం లోని ఆయన స్వగృహంలో గురువారం వాల్యానాయక్ భౌతికకాయానికి డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన అంతక్రియల్లో పాల్గొన్నారు. ఎంఎల్ఏ రాందాస్ నాయక్, బలరాం లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, చింతలపూడి రాజశేఖర్,మండే హన్మంతరావు,మాలోత్ కోటి నాయక్,వెంకటేశ్వర్లు,మడిపెల్లి శ్రీనివాసులు,చిమటా నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



భద్రాచలం, నవంబర్ 21, (ప్రజాజ్యోతి ):

భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ లో గిరిజన సంక్షేమశాఖ పోస్ట్ మెట్రిక్ డిగ్రీ గిరిజన బాలుర వసతిగృహాన్ని భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలో బాలురకు అందుతున్న వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. బాలురకు మంచినీటి సదుపాయంతో పాటు గదుల్లో ఫ్యాన్లు, లైట్లు పనిచేస్తున్నాయా.. మెనూ ఎలా ఉందంటూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గదులను పరిశీలించి భోజనశాలను తనిఖీ చేశారు. ఎలాంటి సమస్య ఉన్నా సంబంధిత అధికారులకు తెలియ చేయాలని సూచించారు. వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలని వార్డెన్, కళాశాల నిర్వాహకులకు సూచించారు. ప్రతినెలా వసతిగృహాలను తనిఖీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజీవరావు, వసతిగృహం వార్డెన్ పాల్గొన్నారు.

